ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.06.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

- ఎన్ డీ ఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం కొద్ది సేపటి క్రితం న్యూఢిల్లీలో ప్రారంభమయింది. ఎన్డీయే పక్ష నేతగా నరేంద్రమోదీ పేరును ప్రతిపాదించిన రాజ్ నాథ్ సింగ్ .
- ఒడిషాలో తొలి బిజేపి ముఖ్యమంత్రి ఎంపిక కోసం ఆ పార్టీ కేంద్ర నాయకులు ఢిల్లీలో చర్చలు జరుపుతున్నారు.
- భారత రిజర్వ్ బ్యాంక్ ఈ రోజు తన ద్వైమాసిక ద్రవ్య సమీక్షను ప్రకటిస్తుంది.
- ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్పు పోటీలో ఈ సాయంత్రం న్యూ యార్క్ లో జరిగే మ్యాచ్ లో Canada Ireland తో తలపడుతుంది.

-------

## NDA Parliamentary Party meeting

కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్ డి ఏ కూటమి సిద్ధం అవుతుండడంతో దేశ రాజధానిలో రాజకీయ కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. ఎన్ డీ ఏ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఇంకొద్ది సేపట్లో న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది. భారతీయ జనతా పార్టీ జనతా దళ్ నాయకులు వేరువేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బిజెపి తెలుగుదేశం పార్టీ జనతాదళ్ యునైటెడ్ లోక్ జనశక్తి పార్టీ చిరాగ్ పాశ్వాన్ వర్గం శివసేన షిండే వర్గం జనతా దళ్ సెక్యులర్ మొదలైన పార్టీల నాయకులు కొత్తగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు ఈ సమావేశానికి హాజరవుతారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, BJP అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ,

పీయూష్ గోయెల్, అనురాగ్ సింగ్ ఠాకూర్, TDP అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, JDU అధ్యక్షుడు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, LJP (R) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్, ఎన్సీపీ నాయకుడు అజిత్ పవార్, ఆర్ ఎల్ డి అధ్యక్షుడు జయంత్ చౌధురీ, జన సేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, Apna Dal (S) నేత అనుప్రియా పటేల, JD (S) నాయకుడు హెచ్ డి కుమారస్వామి మొదలైనవారు ఇప్పటికే సమావేశం కోసం పార్లమెంట్ పాత భవనానికి చేరుకున్నారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ కు క్యాబినెట్ ఏర్పాటు విషయంలో ఎన్డీఏ భాగస్వాములతో చర్చలు జరిపే బాధ్యత అప్పగించారు. నిన్న నడ్డ బిజెపి సీనియర్ నాయకులు, కేంద్ర మంత్రులతో న్యూఢిల్లీలో సుదీర్ఘంగా సమావేశం జరిపారు.

**REV. JDU-MEET: జనతా దళ్ (యునైటెడ్) అధ్యక్షుడు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అధ్యక్షతన పార్టీ పార్లమెంటరీ సమావేశం న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో జరిగింది. లలస్ సింగ్, సంజయ్ కుమార్ ఝా, అజయ్ కుమర్ మండల్, విజయ్ లఓమి కుష్వాహ, కౌసలేంద్రకుమార్, రామ్ నాథ్ ఠాకూర్, దేవేష్ చంద్ర ఠాకూర్, సునీల్ కుమార్, లవ్ లీ ఆనంద్, గిరిధర్ యాదవ్, అనిల్ హెగ్డే** మొదలైన వారు పాల్గొన్నారు. లోక్ జనశక్తి పార్టీ రాంవిలాస్ పాశ్వాన్ పార్లమెంటరీ పార్టీ కూడా సమావేశమై జాతీయ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ ని ఎన్నుకుంది.

ఒడిషా లో బీజేపీ తొలి ముఖ్యమంత్రి పదవి నియామకం కోసం ఏర్పాట్లు చేస్తుండడంతో వివిధ అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. కనీసం ఆరుగురు అభ్యర్థులు ముఖ్యమంత్రి పదవికి పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన 20 మంది పార్లమెంట్ సభ్యులతో సహా రాష్ట్ర నాయకులందరూ ఢిల్లీలో మకాం వేసి ఈ అంశంపై కేంద్ర నాయకులతో సమావేశం కానున్నారు. ఎంపీలు ఇతర నాయకుల అభిప్రాయాలు సేకరించిన అనంతరం బిజెపి కేంద్ర

నాయకత్వం ఒడిశా కొత్త ముఖ్యమంత్రి అభ్యర్థిని పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపిక చేస్తుంది.

**RAHUL GANDHI :** స్టాక్ మార్కెట్ కుంభకోణం గురించి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ ఖండించింది. మార్కెట్లో పెట్టుబడిదారులను మోసం చేస్తే ఎందుకు రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారని నిన్న న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ సీనియర్ నాయకుడు గోయల్ అన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజు మార్కెట్ పెట్టుబడిదారులకు మరింతగా లాభాలు వచ్చాయని అంటూ, ఆయన విదేశీ పెట్టుబడిదారులకు నష్టం జరిగినప్పటికీ భారతీయ పెట్టుబడిదారులు మాత్రం ప్రయోజనమే కలిగిందని అన్నారు. అంతకుముందు నాలుగో తేదీన స్టాక్ మార్కెట్లో కుప్పకూలడంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు జరిపించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**PM QS RANKINGS:** గత దశాబ్ద కాలం లో విద్యారంగంలో గుణాత్మక మార్పులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు చెప్పారు. ప్రపంచ విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్స్ లో G20 దేశాలలో యూనివర్శిటీ ప్రాతినిధ్యంలో మన దేశం అత్యధిక వృద్ధిని నమోదు చేసిన సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఈ ర్యాంకింగ్ 2015 జాబితాలో భారత్ లో 11 విశ్వవిద్యాలయాలకు స్థానం లభించగా, ఈ సంఖ్య 318 శాతం మేరకు పెరిగి 2025 జాబితాలో 46కి చేరుకుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ,సంస్థలు వారి కృషి అంకితభావానికి సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు. తన మూడవ పదవీ కాలంలో పరిశోధన ఆవిష్కరణలను మరింత పెంచడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించారు.

**MUMBAI-RBI- MONTHLY POLICY:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈరోజు ద్వై మాసిక ద్రవ్య విధాన సమీక్షను ప్రకటిస్తుంది. ఆర్బిఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశం జూన్ 5 నుంచి మూడు రోజుల పాటు జరుగుతోంది. ఏప్రిల్ లో

జరిగిన సమావేశంలో ఆర్బీఐ తన వద్ద వాణిజ్య బ్యాంకు రుణాలు తీసుకున్నప్పుడు వసూలు చేసే వడ్డీ రేటు అయిన రెపో రేటును 6.5 శాతంగానే ఉంచింది. వడ్డీ చెల్లింపుల ద్వారా బ్యాంకుల నుండి అదనపు నగదుని తీసుకునేందుకు ఏర్పాటు చేసిన స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటును 6.25 శాతంగా, బ్యాంకులు ఒడిదుడుకులకు గురి కాకుండా అత్యవసర పరిస్థితులలో ఆర్బీఐ నుండి రుణం పొందడానికి ఏర్పాటు చేసిన మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు, బ్యాంకు రేట్లను 6.75 శాతంగా ఆర్బీఐ నిర్ణయించింది. 2023 ఫిబ్రవరిలో ఆర్బీఐ రెపో రేటును 6.5 శాతం పెంచింది. కేంద్ర బ్యాంక్ అయిన బ్యాంకు ఈ వడ్డీ రేట్లను ప్రస్తుత స్థాయిలో ఉంచుతుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

**REV. IMD:** రానున్న నాలుగు రోజుల్లో దేశంలో మధ్య దక్షిణ ప్రాంతాలతో సహ చాలా ప్రాంతాలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసె నేపథ్యంలో భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నైరుతి రుతుపవనాలు మధ్య అరేబియా సముద్రం, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, కోస్తా ఆంధ్ర ప్రదేశ్, బంగాళాఖాతంలోని చాలా ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయని IMD తెలిపింది. నైరుతి రుతుపవనాలు మరింత పురోగమించడంతో కొంకణ్, గోవా, మహారాష్ట్ర, మరాఠ్వాడా, సౌరాష్ట్ర, కచ్, కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాం, రాయలసీమ, తెలంగాణ కర్ణాటకలలో రానున్న నాలుగు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశంఉంది. ఈశాన్య ప్రాంతం, పశ్చిమ బెంగాల్, సిక్కింలో ఉరుములు , మెరుపులతో కూడిన విస్తృత వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD అంచనా వేసింది. కొన్నిచోట్ల వర్షం, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉంది. జమ్మూ, కాశ్మీర్, లదాఖ్, గిల్గిత్, ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో కూడా రానున్న రెండు మూడు రోజుల పాటు ఇవే పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం వరకు తీవ్రమైన వేసవి పరిస్థితులు ఉండే అవకాశం ఉందని IMD తెలిపింది. వచ్చే రెండు మూడు రోజుల వరకు మధ్యప్రదేశ్, జార్ఖండ్, పంజాబ్, హర్యానా, బీహార్ ఒడిశాలో వేడి గాలుల

పరిస్థితులు చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఢిల్లీలో రానున్న రెండు రోజులపాటు ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని IMD అంచనా వేసింది. దేశ రాజధానిలో ఈరోజు 43 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది.

**PM UKRAINE PREZ:** ఉక్రెయిన్‌లో పర్యటించాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ ఆహ్వానం పంపారు. ఈ ఇద్దరు నాయకుల మధ్య ఫోన్ సంభాషణలో ఆహ్వానిస్తూ, అనుకూలమైన సమయంలో మోదీ Ukraine సందర్శించాలని ఆయన చెప్పారు. ఇటీవల ఎన్నికల విజయంపై ప్రధానమంత్రి మోదీకి జెలెన్ స్కీ అభినందనలు తెలియచేస్తూ, ప్రభుత్వం త్వరగా ఏర్పడాలని ఆకాంక్షించారు. భారతీయ ప్రజల ప్రయోజనం కోసం రెండు దేశాల మధ్య నిరంతర ఫలవంతమైన సహకారం జరగాలని అంటూ జెలెన్ స్కీ రానున్న ప్రపంచ శాంతి సదస్సులో భారతదేశం పాల్గొనడం ఎంతో ముఖ్యమని అన్నారు. అత్యున్నత స్థాయిలో భారత్ తో భాగస్వామ్యం తమకు కీలకమని ఆయన ఉద్ఘాటించారు.

**BANGLADESH-UN CHIEF** : మయన్మార్ లో పోరాటం తీవ్రమవుతుండడం పట్ల యునైటెడ్ నేషన్స్ ఉన్నత కార్యదర్శి యాంటోనియా గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో సాయుధ తిరుగుబాటు జరుగుతున్న నేపథ్యంలో తాత్మా ఢా అనే మయన్మార్ సైన్యం విస్తృతంగా దాడులు జరుపుతోందని , ఈ దాడుల్లో భారీగా ప్రాణ నష్టం జరిగిందని, ఈ ప్రాణ నష్టం పట్ల ఉన్నత కార్యదర్శి ఆందోళన వ్యక్తం చేశారని యునైటెడ్ నేషన్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. గత అక్టోబరు నుంచి మూడు స్థానిక జాతీయ తిరుగుబాటు సంస్థలతో జరుగుతున్న పోరాటంలో సైన్యం అనేకమంది పౌరులను హతమార్చిందని, మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని, విస్తృతంగా, విచక్షణా రహితంగా విమాన దాడులు జరుపుతుందని అంటూ... ఉన్నత కార్యదర్శి వీటికి బాధ్యులైన వారిని శిక్షించాలని పిలుపునిచ్చారు. మయన్మార్ లో

పరిస్థితి క్షీణిస్తుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ ఆయన – అన్ని వర్గాల ప్రజలను కాపాడాలని , సైన్యం సంయమనం పాటించి అంతర్జాతీయ మానవతా చట్టాల ప్రకారం పౌరుల పరిరక్షణ ప్రాధాన్యతగా వ్యవహరించాలని గుటెరస్ చెప్పారు. అంతర్జాతీయంగా మయన్మార్ లో పరిస్థితి పట్ల స్పందించవలసిన అవసరం ఉందని కూడా ఆయన చెప్పారు. ఇండోనేషియాలోని జకార్తాలో జరుగుతున్న ఇండోనేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఈ మధ్యాహ్నం పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో భారత shuttler లక్ష్య సేన్ డెన్మార్క్‌కు చెందిన అండర్స్ ఆంటోన్‌సెన్‌తో తలపడనున్నాడు. నిన్న జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో సేన్ వరుస ఆటల్లో 21-9, 21-15తో జపాన్‌కు చెందిన కెంటా నిషిమోటోపై విజయం సాధించాడు.

**T20 WORLDCUP CRICKET**: ICC పురుషుల T20 World Cup పోటీలో అమెరికా మాజీ చాంపియన్ Pakistanని అయిదు వికట్ల తేడాతో ఓడించింది. మరొక మ్యాచ్ లో స్కాట్ లాండ్ నమీబియాని **అయిదు వికెట్ల తేడాతో ఓడించింది. ఈరోజు సాయంత్రం న్యూయార్క్ లో జరిగే మ్యాచ్ లో కెనడా ఐర్లాండ్ తో తలపడుతుంది.**

NDA Parliamentary Party meeting will begin in a short while from now at old parliament house in New Delhi. Newly elected MPs of BJP, TDP, JD(U), LJP (R), Shiv Sena (Shinde Faction), JD(S), and other constituent parties of NDA have arrived to attend the meeting. BJP President J P Nadda, Union Ministers Amit Shah, Rajnath Singh, Nitin Gadkari, Piyush Goyal, Anurag Singh Thakur, TDP Chief Chandrababu Naidu, JDU President and Bihar CM Nitish Kumar, LJP (R) Chief Chirag Paswan, NCP leader Ajit Pawar, RLD Chief Jayant Chaudhary, Jan Sena Chief Pawan Kalyan, Apna Dal (S) leader Anupriya Patel, JD (S) leader H D Kumaraswamy are among other leaders arrived for the meeting.

**<><><>**

Janata Dal (United) convened a parliamentary meeting of the party in New Delhi today. JDU's Lalan Singh, Sanjay Kumar Jha, Ajay Kumar Mandal, Vijay Lakshmi Kushwaha, Kaushalendra Kumar, Ram Nath Thakur, Devesh Chandra Thakur, Sunil Kumar, Lovely Anand, Giridhari Yadav, Anil Hegde were among other leaders who attended the meeting. Meanwhile, Lok Janshakti Party (Ram Vilas) also held a parliamentary party meeting in the national capital. In the meeting, National President Chirag Paswan was chosen as the leader of the Parliamentary Committee of the party.

**<><><>**

The notification for election to three seats of Rajya Sabha in Kerala has been issued. The tenure of CPI leader Binoy Biswam, CPI (M) leader Elamaram Kareem and KC (M) leader Jose K Mani is ending on 1st of July. Notification for bypoll to one seat from Maharashtra in the Rajya Sabha was also issued yesterday. The seat has been vacant due to resignation of NCP leader Praful Patel. Nominations can be filed for the seats in Kerala and Maharashtra till 13th of this month. Polling will be held on 25th June.

**<><><>**

Prime Minister Narendra Modi today emphasised that his government focused on qualitative changes in the education sector over the past decade. His statement comes after the country registered the highest growth in university representation among G20 nations in QS World University Rankings. India saw an increase of 318 percent, from 11 varsities in the 2015 edition of this ranking to 46 in the 2025 edition.

**<><><>**

The Reserve Bank of India today decided to keep the policy repo rate unchanged at 6.50 per cent for the eighth time in a row. Consequently, the standing deposit facility (SDF) rate remains at 6.25 percent and the marginal standing facility (MSF) rate and the Bank Rate at 6.75 per cent. The decisions were taken by a 4 to 2 majority. The MPC also decided by a majority of 4 out of 6 members to remain focused on withdrawal of accommodation to ensure that inflation progressively aligns to the target, while supporting growth. The Monetary Policy Committee (MPC) met on 5th, 6th and 7th June.

**<><><>**

Ukrainian President Volodymyr Zelenskyy has extended an invitation to Prime Minister Narendra Modi to visit Ukraine at a convenient time. The invitation came during a phone conversation between the two leaders, where Zelenskyy congratulated Prime Minister Modi on his recent election victory and wished for the swift formation of the government.

**<><><>**

India Meteorological Department (IMD) has issued yellow alert warning for rainfall, thunderstorms and lightning over many parts of country including Central and Southern regions for the next four days. The IMD said, southwest monsoon has further advanced into some more parts of central Arabian Sea, Karnataka, Maharashtra, Telangana, Coastal Andhra Pradesh and most parts of Bay of Bengal.

The IMD also forecast that the conditions are favourable for further advancement of southwest monsoon into some more parts of some parts of south Chhattisgarh, South Odisha and remaining parts of Bay of Bengal during the next 3-4 days.

Meanwhile in Delhi, the IMD predicted dust storms and thunderstorms for the next two days. The maximum temperature in the national capital is likely to hover around 43 degrees Celsius today.

**<><><>**

In badminton, India's ace shuttler Lakshya Sen will take on Anders Antonsen of Denmark in the Men's singles quarter-final at the Indonesia Open Badminton in Jakarta, Indonesia this afternoon. Sen defeated Kenta Nishimoto of Japan, in straight games 21-9, 21-15, in the pre-quarters yesterday.

**BANGLADESH-UN CHIEF**

UN Secretary-General Antonio Guterres expressed deep concern yesterday for the increasing conflict in Myanmar.

"The Secretary-General is deeply concerned by the increasing violence across Myanmar and strongly condemns the recent attacks by the Myanmar military that have reportedly killed scores of civilians, including in Rakhine State and Sagaing Region," spokesman Stephane Dujarric said in a statement.

The Tatmadaw, as the Myanmar military is known, is struggling to contain the nationwide biggest armed resistance since it seized power in 2021.

Since October, the Tatmadaw has suffered personnel losses while battling a coordinated offensive known as 'Operation 1027' by an alliance of three ethnic insurgent groups, 'Three Brotherhood Alliance'. Apart from that ‘People’s Defence Forces’ formed after the coup that ousted Aung San Suu Kyi’s government who have

launched renewed attacks against the junta.

Guterres emphasized the urgent need to protect all communities, noting ongoing human rights violations and indiscriminate aerial bombings.

"Those responsible must be held to account," noted the statement.

"The Secretary-General calls on all parties to the conflict to exercise maximum restraint, prioritize protection of civilians in accordance with international humanitarian law," it said, urging all to "prevent further incitement of communal tension and violence."

Guterres highlighted the regional implications of Myanmar's deteriorating situation and called for a unified international response.

He urged support for his Special Envoy Julie Bishop to help build an inclusive Myanmar-led process toward sustainable peace, in cooperation with the Association of Southeast Asian Nations (ASEAN) and neighboring countries.

The majority of Rohingya fled a brutal military crackdown in Rakhine State in 2017. Most are housed in overcrowded camps in Cox’s Bazar, Bangladesh, but since late 2020, about 35,000 have been relocated to the island of Bhasan Char.

**<><>Navalsang Parmar/Dhaka/Mail/1051**